## క్లుప్తంగా

### నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

భద్రాచలంటౌన్: భద్రాచలం డివిజన్‌లోని విత్తన దుకాణాలలో నకిలీ పత్తి విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాచలం ఏడీఏ సుధాకర్ అన్నారు. భద్రాచలం పట్టణంలోని పలు విత్తన దుకాణాల్లో ఆయన విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నాలుగు దుకాణాల్లో కంపెనీ సోర్స్ సర్టిఫికెట్ లేకపోవడంతో పాటు రిజిస్టర్ అప్‌డేట్ సరిగా లేకపోవడంతో 612 పత్తి ప్యాకెట్లను సీజ్ చేశారు. రికార్డులు నిర్వహన సరిగా లేకపోయినా.. అనుమతులు లేని విత్తనాలు విక్రయించినా.. దుకాణాల లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఓ అనిల్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

### అందుబాటులోకి సాంకేతిక విద్య

మణుగూరురూరల్: ఏజెన్సీ ప్రాంతమైన పినపాన నియోజకవర్గ విద్యార్థులకు సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చిందని పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. గురువారం మణుగూరులో నూతనంగా ఏర్పాటైన ఆదర్శ పాలిటెక్నిక్ బాలుర కళాశాలలో పాలిటెక్నిక్ ఎంట్రన్స్‌కు క్వాలిఫై అయిన విద్యార్థులకు భవిష్యత్ అడ్మిషన్లపై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ఎమ్మెల్యే రేగా కాంతారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అందరికీ విద్యలో భాగంగా విద్యావ్యవస్థ మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు విద్యలో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కుర్రి నాగేశ్వరరావు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ బి.శ్రీనివాస్, పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

### నియామకపత్రం అందజేత

మణుగూరురూరల్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని మణుగూరు ఓసీ ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామానికి చెందిన పద్దం భద్రమ్మకు జీఓ నంబర్ 34 ప్రకారం ఉద్యోగ అర్హత నియామక పత్రాన్ని గురువారం జీఎం దుర్గం రామచందర్ అందజేశారు డీజీఎం(ఐఈడీ) వెంకట్రావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, టీబీజీకేఎస్ నాయకులు ప్రభాకర్‌రావు, వీరభద్రుడు, సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజ్, సీనియర్ పిఓ రామేశ్వరరావు, సెక్యూరిటీ అధికారి షబ్బీరుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

### ఉత్తమ సేవలకు అరుదైన గౌరవం



కలెక్టర్ అనుదీప్ నుంచి పురస్కారం అందుకుంటున్న సంస్థ ప్రతినిధులు

భద్రాచలంఅర్బన్: భద్రాచలం పట్టణంలోని గ్రామ పంచాయతీతో సంయుక్తంగా 2020 నుంచి పని చేస్తున్న ఐటీసీ వావ్ సంస్థకు అరుదైన గౌవరం దక్కింది. గడిచిన మూడేళ్లుగా తడి, పోడి చెత్తను వేరు చేసే కార్యక్రమంలో భాగంగా వారు చేస్తున్న సేవలకు, ఇందుకు సంబంధించి ప్రజలకు, కార్మికులకు కల్పించిన అవగాహన కార్యక్రమాలకుగాను ఉత్తమ సేవా పురస్కారం అందింది. గురువారం భద్రాచలం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గ్రామ సభ నిర్వహించారు. సభలో కలెక్టర్ అనుదీప్ పాల్గొని ఐటీసీ వావ్ సంస్థకు ఉత్తమ సేవా పురస్కారాన్ని అందజేశారు. వారు చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కలెక్టర్ ఐటీసీ వావ్ సంస్థ అధికారులను కోరారు. కార్యక్రమంలో జిల్లా గ్రామ పంచాయతీ అధికారి రమాకాంత్, భద్రాచలం ఇన్‌చార్జ్ తహశీల్దార్ రామకృష్ణ, డీఎల్‌పీఓ నవీన్, పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, ఐటీసీ హెచ్‌ఆర్ మేనేజర్ మరడాన శ్రీనివాస్‌రావు, వావ్ ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ రమ్య, ఫ్లీడ్ అధికారులు రాజేశ్వరి, అయ్యప్ప, సౌజన్య పాల్గొన్నారు.

### 'భట్టి' పుట్టిన రోజు వేడుకలు



కేకును కట్ చేస్తున్న ఎమ్మెల్యే పొదెం వీరయ్య, నాయకులు

కాంగ్రెస్‌పార్టీ సీఎల్పీ నాయకుడు, మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలను పలు నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచి పెట్టారు. భట్టి చేపట్టిన పీపుల్స్ మార్చ్ యాత్ర విజయవంతంగా పూర్తి కావాలని ఆకాంక్షించారు.

# ఊరూరా పల్లెప్రగతి సంబరాలు

రాష్ట్ర ఆవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఊరూరా పల్లెప్రగతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయాల్లో జాతీయజెండాను ఎగురవేశారు. గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తరువాత గ్రామపంచాయతీల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు సభల్లో వివరించారు. ముఖ్యంగా పల్లె ప్రకృతి వనాలు, డంపింగ్‌షెడ్లు, వైకుంఠధామాలు, సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, ట్రాక్టర్లు, ట్యాంకర్ల కొనుగోలుతో గ్రామాలు అభివృద్ధి పథంలో పయనిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులను, గ్రామపంచాయతీ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. – సాక్షి నెట్‌వర్క్



బూర్గంపాడు: నాగినేనిప్రోలు గ్రామపంచాయతీలో పల్లెప్రగతి సంబరాలు



కరకగూడెం: పంచాయతీ సిబ్బందిని సత్కరించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు



చంద్రుగొండ: పల్లెప్రగతి ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజలు, ప్రజాప్రతినిధులు



అన్నపురెడ్డిపల్లి: ప్రజలతో ఎర్రగుంటలో మానవహారం నిర్వహిస్తున్న పంచాయతీ బాధ్యులు



చంద్రుగొండ: మద్దుకూరు పంచాయతీ కార్యాలయంలో జెండా వందనం..



దమ్మపేట: పంచాయతీ కార్మికుడిని సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు



మణుగూరురూరల్: సభలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ పోశం నరసింహారావు



అశ్వారావుపేటరూరల్: వినాయకపురంలో పంచాయతీ కార్మికులకు సన్మానం..



అశ్వాపురం: మొండికుంటలో పల్లె ప్రకృతివనం సందర్శనలో సర్పంచ్, ఉపసర్పంచ్, గ్రామస్తులు



చర్ల: సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్

## 'గిరిజన ఉత్సవాన్ని' జయప్రదం చేయాలి

భద్రాచలం: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం జరిగే గిరిజన ఉత్సవాలను సంబంధిత ఐటీడీఏ యూనిట్ అధికారులు జయప్రదం చేయాలని ఐటీడీఏ ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్ కోరారు. గురువారం ఐటీడీఏ సమావేశం మందిరంలో గిరిజన ఉత్సవాల నిర్వహణ కార్యక్రమాల ఏర్పాట్లపై ఆయా శాఖల యూనిట్ అధికారులతో ఏపీఓ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ ఉత్సవాలకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, గిరిజన నాయకులు హాజరవుతారని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. యూనిట్ అధికారులకు అప్పగించిన బాధ్యతలను పూర్తి చేయాలన్నారు. సిబ్బందికి దిశానిర్దేశం చేస్తూ అతిథులకు గౌరవ మర్యాదలతో ఉత్సవాన్ని జయప్రదం చేయాలని సూచించారు. సమావేశంలో ఐటీడీఏ పరిపాలన అధికారి భీమ్, జీసీసీ డీఎం విజయ్ కుమార్, ఎస్.ఓ సురేష్ బాబు, ఏసీఎంఓ రమణయ్య, అగ్రికల్చర్ ఏడీ భాస్కరన్, పవర్ ఏపీఓ మునీర్ పాషా, ఏటీడీఓ నర్సింగరావు, చంద్రమోహన్, టీపీ శ్రీనివాసరావు, డీఈ హరీష్, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలు ఇస్తున్న ఏపీఓ జనరల్ డేవిడ్‌రాజ్

## వినియోగదారులకు అవగాహన



వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా అధికారి మనోహర్

భద్రాచలంఅర్బన్: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వస్తువుల కొనుగోలులో వినియోగదారులు పాటించాల్సిన జాగ్రత్తలపై గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా తూనికలు కొలతలు శాఖ అధికారి కె.మనోహర్ తెలిపారు. గురువారం భద్రాచలం పట్టణంలోని కూరగాయల మార్కెట్, చేపలు, మాంసపు మార్కెట్, పెట్రోల్ బంకులు, వ్యాపార దుకాణాలలో కొనుగోలులో వినియోగదారులు పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తూనికల్లో మోసాలను అరికట్టేందుకు గురు, శుక్రవారాల్లో రెండు రోజుల పాటు కొనుగోలులో పాటించాల్సిన జాగ్రత్తలపై వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, పౌర సరఫరాల సంస్థ మేనేజర్ త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ సభలా మార్చేందుకు ప్రయత్నం

దుమ్ముగూడెం: అశ్వాపురం మండలకేంద్రంలో బుధవారం జరిగిన సీతమ్మ సాగర్ ప్రాజెక్టు పర్యావరణ అనుమతులు, ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఏర్పాటు చేసిన సమావేశాన్ని బీఆర్‌ఎస్ సభలా మార్చేందుకు అధికారులు, నాయకులు శతవిధాలా ప్రయత్నించారని నిర్వాసిత రైతుసంఘం అధ్యక్షుడు కొమరం దామోదరరావు ఆరోపించారు. గురువారం ములకపాడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిర్వాసిత రైతులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. సీతమ్మ సాగర్ ప్రాజెక్టు నిర్మాణం వల్ల 4 మండలాల రైతులు నిర్వాసితులు అవుతున్నారని, కానీ ప్రజాభిప్రాయ సేకరణకు మాత్రం సమాచారం ఇవ్వకుండా వాళ్లకు కావలసిన కొంత మంది వ్యక్తులతోనే అభిప్రాయ సేకరణ చేశారని, ఎన్‌జీఓ సంఘాలపేరుతో ఎక్కడెక్కడో ఉన్న వారితో ప్రారంభించారని అన్నారు.

ప్రశ్నించిన రైతులను పోలీసు అధికారులు నెట్టివేయడానికి ప్రయత్నించినట్లు ఆరోపించారు. సాగి రామ చంద్రరావు మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు వల్ల ప్రమాదం పొంచి ఉందని, ఇక్కడి అనేక పరిశ్రమలు సైతం మునిగిపోతాయని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం భేషజాలకు పోకుండా పర్యావరణ అనుమతులు తీసుకుని ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నీలాద్రి వర్మ, తుష్టికామరాజు, తెల్లం శ్రీనివాస్, సారయ్య, కణితి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కొమరం దామోదరరావు

### ద్విచక్రవాహనం చోరీ

చంద్రుగొండ: మండల కేంద్రానికి చెందిన పణితి రవి జాతీయ రహదారి పక్కన పార్క్ చేసిన పల్సర్ వాహనం(టీఎస్ 28 ఈ 6541) బుధవారం రాత్రి చోరీకి గురైంది. రాత్రి 10.30 గంటలకు ఇంటి ఎదుట వాహనాన్ని పార్క్ చేసిన ఆయన గురువారం ఉదయం చూడగా కనిపించలేదు. దీంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కాగా, పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలో చోరీ జరగడం గమనార్హం.

### చర్యలు చేపట్టాలి

బూర్గంపాడు: పోలవరం బ్యాక్‌వాటర్‌తో గోదావరి వరదలు పెరిగే అవకాశాలున్న పరిస్థితుల్లో ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమొక్రసీ డివిజన్ నాయకుడు డి.పున్నంచంద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. గత ఏడాది వరదలను దృష్టిలో ఉంచుకుని గోదావరి వరద ముంపు ప్రాంతాల్లో కరకట్టల నిర్మాణాలకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. గత ఏడాది వరద ముంపు బాధితులకు అందాల్సిన పరిహారం కూడా తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు.

### తాగునీరు అందించాలి

దుమ్ముగూడెం: మండలంలోని డబ్ల్యూఎల్ రేగుబల్లి పంచాయతీలో నెలకొన్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామస్తులు ఎంపీడీఓ ముత్యాలరావు, ఎంపీపీ రేసు లక్ష్మిలకు గురువారం వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు గత కొంతకాలంగా గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. మిషన్ భగీరథ నీళ్లు రావటం లేదని గ్రామంలోని బోర్లు ఎండి పోయాయని తక్షణమే ఈ సమస్యపై తగు చర్యలు తీసుకోవాల కోరారు. స్పందించిన ఎంపీడీఓ.. పంచాయతీ ట్యాంకర్‌తో పాటుగా మరొక ట్యాంకర్ ఏర్పాటు చేసి ముందుగా యుద్ధప్రాతిపదికన మంచినీరు అందిస్తామని, మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడి నీళ్లు సకాలంలో అందే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఒకవేళ ఆ ప్రదేశంలో నీళ్ల పడే విధంగా ఉంటే నూతన బోరు కొట్టించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపుతామని తెలిపారు. కార్యక్రమంలో కాల్వ పూర్ణయ్య, దామెర్ల శ్రీనివాసరావు, గంట్ల సురేష్.పిట్టా పూర్ణయ్యలు పాల్గొన్నారు.

### జ్వరపీడితులకు పరామర్శ

అశ్వారావుపేటరూరల్: జ్వరాలతో బాధపడుతూ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని గురువారం బీఆర్‌ఎస్ నాయకులు మందపాటి మోహన్‌రెడ్డి పరామర్శించారు. మండలంలోని వడ్డెర రంగాపురం గ్రామానికి చెందిన కొంత మంది గ్రామస్తులు గతకొద్ది రోజులుగా జ్వరాలతో బాధపడుతున్నారు. వీరిని పరామర్శించి వైద్యులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన కోరారు.

## చట్టాలపై అవగాహన అవసరం

మణుగూరురూరల్: ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని మణుగూరు ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ కోర్ట్ మెజిస్ట్రేట్ ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం కోర్ట్ ఆవరణలో మణుగూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయచైతన్య సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కక్షిదారులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు.

కార్యక్రమంలో మణుగూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మేదరమెట్ల శ్రీనివాసరావు, న్యాయవాదులు బిక్కసాని శ్రీనివాస్, రామ్మోహన్, మధుసూధన్, రుద్ర వెంకట్, ప్రభు కిరణ్, చిత్రా సరస్వతి, వీరంకి పద్మావతి, రాము తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మెజిస్ట్రేట్ వెంకటేశ్వర్లు

## పరిపాలనా సౌలభ్యానికి కొత్త భవనాలు

బూర్గంపాడు: పరిపాలన సౌలభ్యం కోసం కొత్తగా ఏర్పాటైన గ్రామపంచాయతీలకు ప్రభుత్వం నూతన భవనాలు నిర్మిస్తోందని జెడ్పీటీసీ సభ్యురాలు కామిరెడ్డి శ్రీలత అన్నారు. మండల పరిధిలోని మోతె, తాళ్లగొమ్మూరు, కోయగూడెం, వేపలగడ్డ గ్రామపంచాయతీలకు నూతన భవనాల నిర్మాణాలకు గురువారం ఆమె స్థానిక సర్పంచ్‌లతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఐదువందల జనాభా ఉన్న గిరిజన ఆవాసాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. స్థానిక సంస్థలకు నిధులు మంజూరు చేసి గ్రామాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. అయా కార్యక్రమాలలో పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, సర్పంచ్‌లు తుపాకుల రామలక్ష్మి, కొయ్యల పుల్లారావు, సూరమ్మ, ఎంపీడీఓ వివేక్‌రామ్, పంచాయతీరాజ్ ఏఈ వెంకటేశ్వరరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అశ్వాపురం: తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి కార్యక్రమంలో మండల పరిధిలోని సండ్రలబోడు, చింతిర్యాలకాలనీ, రామచంద్రాపురం గ్రామ పంచాయతీల్లో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాలకు గురువారం జెడ్పీటీసీ సూదిరెడ్డి సులక్షణ శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కుంజా రామారావు, పాయం భద్రయ్య, కాకా అశోక్, పీఆర్ ఏఈ చక్రధరాచారి, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



బూర్గంపాడు: కోయగూడెం గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న జెడ్పీటీసీ, సర్పంచ్



అశ్వాపురం: సండ్రలబోడులో జెడ్పీటీసీ సులక్షణ ఆధ్వర్యంలో..

## వయోవృద్ధులను వేధించొద్దు



వయోవృద్ధుల హెల్ప్‌లైన్ నంబర్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న నరేష్

చంద్రుగొండ: వయోవృద్ధులు, దివ్యంగులను వేధించవద్దని, అవసరం అయితే వారికి సహాయం చేయాలని వయోవృద్ధులు, దివ్యాంగుల సంక్షేమశాఖ జిల్లా అధికారి నరేష్ సూచించారు. మండలకేంద్రం చంద్రుగొండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం వయోవృద్ధుల వేధింపులపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ.. వయోవృద్ధులు, దివ్యాంగులను ఎవరైనా వేధిస్తున్నట్లు మీ దృష్టికి వస్తే హెల్ప్‌లైన్ నంబర్ 14567కు సమాచారం ఇవ్వాలని కోరారు. హెల్ప్‌లైన్‌కు సంబంధించి ఐసీడీఎస్, పాఠశాల సిబ్బందితో కలిసి ఆయన బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం మంజుశ్రీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాణి అంగన్‌వాడి టీచర్ బూషమ్మ, అరుణ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను విస్మరిస్తే సహించం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకుడు అయోధ్య

మణుగూరురూరల్: ప్రజా సమస్యలను విస్మరిస్తే సహించేది లేదని, సమస్యల పరిష్కారం కోసం ఎంతటి పోరాటాలకైనా సిద్ధమేనని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బి.అయోధ్య అన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నిర్మాణానికి, బాధితులకు ప్యాకేజీ, యువతకు ఉద్యోగాల కల్పనలో సీపీఐ కృషిని గుర్తు చేశారు. నిర్వాసితుల్లో ఇంకా పలువురికి ఉద్యోగ నియామకాలు పెండింగ్‌లో ఉన్నాయని, జెన్‌కో సీఎండీ, కలెక్టర్‌లు చొరవ తీసుకుని వారికి కూడా ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. మణుగూరు నుంచి బీటీపీఎస్ వరకు ప్రధాన రహదారి అధ్వానంగా తయారై తరచూ ప్రమాదాలు సంభవిస్తున్నాయని, సంబంధింత అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు.

బీటీపీఎస్ నుంచి వెలువడుతున్న బూడిద వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం కొత్తగూడెంలో జరిగిన ప్రజాపోరుగర్జనకు తరలివచ్చి విజయవంతం చేసిన నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో పార్టీ జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి, నియోజకవర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు ఆర్.లక్ష్మీనారాయణ, నాయకులు దుర్గ్యాల సుధాకర్, అక్కి నర్సింహారావు, ఎస్‌కె.సర్వర్, సోందె కుటుంబరావు, ఎస్వి.నాయుడు, రాంబాబు, వీరయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### అటెన్షన్ ప్లీజ్



## పొంచి ఉన్న ప్రమాదం



భద్రాచలం పట్టణంలోని మెడికల్ కాలనీ రెండో లైన్‌లో రోడ్డుపై గుంతను తవ్వి వదిలేశారు. మిషన్ భగీరథ పనుల్లో భాగంగా ఈ గుంతను పంచాయతీ అధికారులు తవ్వించినట్లు స్థానికులు చెబుతున్నారు. సుమారు రెండు నెలలు కావస్తున్నప్పటికీ దీనిని పూడ్చక పోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో చిన్నారులు, ద్విచక్రవాహన దారులు ఈ రోడ్డుపై వెళ్తూ గుంతను గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంతను పూడ్చే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– భద్రాచలంటౌన్

ప్రశ్నించాల్సిన అధికారి: వెంకటేశ్వర్లు, పంచాయతీ ఈఓ
ఫోన్ నంబర్: 95050 13090

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | లక్ష్మయ్య, ACO - 8074270476
కొత్తగూడెం యాకూబ్ పాషా - 80083 21148 | భద్రాచలం కె. హరేంద్ర - 99632 02011
పినపాక ఎన్. లక్ష్మయ్య - 80742 70476 | ఇల్లందు బి. కిషన్ - 63052 41411
అశ్వారావుపేట ఎన్. దుర్గారాంప్రసాద్ - 79979 58226 | టోల్‌ఫ్రీ నెం.: 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

యస్.రవిబాబు - 99516 02914
కె. మధు - 97059 44416
ఎన్. శేషయ్య - 99121 99148